## కల్వకుర్తి పట్టణాభివృద్ధికి సహకరించాలి

మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్



2



నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

మంగళవారం 3, మార్చి 2026 | పేజీలు:4


# రాయపర్తిలో లిక్కర్ మాఫియా!




- ఎక్సైజ్ కళ్ళు మూసె.. బెల్ట్ షాపులు ఊపిరి తీసె!
- సిండికేట్ మాయాజాలం..
- మందుబాబుల జేబులకు భారీ కన్నం!
- పచ్చని పల్లెల్లో మద్యం చిచ్చు..
- చూస్తూ ఊరుకుంటారా ఆబ్కారీ అధికారులు?
- రాయపర్తి వైన్ షాపుల అరాచకం
- అధిక ధరల బాదుడు..
- నిబంధనల తుంగలో తొక్కాడు!
- వైన్ షాపులో దొరకని మద్యం సైతం బెల్ట్ షాపుల్లో లభ్యం

**నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి, మచ్చ శ్రావణ్ రాయపర్తి-మార్చి 02:**

రాయపర్తి మండలం ప్రస్తుతం మద్యం సిండికేట్ల అడ్డాగా మారింది. ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ, చట్టాన్ని చుట్టచుట్టేసి కొందరు వైన్ షాపు యజమానులు సాగిస్తున్న అక్రమ దందా పరాకాష్టకు చేరింది. పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చిన 300కు పైగా బెల్ట్ షాపులే ఇందుకు ప్రత్యక్ష సాక్ష్యం. మండలంలోని మూడు ప్రధాన వైన్ షాపులు (భద్రకాళి, బాలాజీ, కాసా) ఒకే గొడుగు కింద చేరి సిండికేట్‌గా ఏర్పడి, సామాన్య ప్రజల రక్తాన్ని జుర్రుకుంటున్నాయి.

## అదనపు బాదుడు.. జేబు ఖాళీ!

ప్రభుత్వం నిర్ణయించిన MRP ధరలకు కాలం చెల్లింది. బెల్ట్ షాపుల్లో క్వార్టర్ సీసాపై ₹20 నుండి ₹40 వరకు, ఫుల్ బాటిల్‌పై ₹80 వరకు అదనంగా వసూలు చేస్తూ సామాన్యులను దోచుకుంటున్నారు. విచిత్రమేమిటంటే, ఈ అక్రమ వసూళ్లలో ఎక్సైజ్ అధికారుల వాటా కూడా ఉందనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి.

## ఎక్సైజ్ శాఖ నిద్రమత్తు ఎప్పుడు వదులుతుంది?

గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహించడం నేరమని తెలిసినా, అధికారుల కనుసన్నల్లోనే ఈ దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతోంది. పక్క మండలాల నుంచి మద్యం రాకుండా సొంతంగా నిఘా పెట్టుకున్న సిండికేట్ నాయకులు, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ తమ సొంత సామ్రాజ్యాన్ని ఏలుతున్నారు. ఎక్సైజ్ శాఖ ఉన్నది మద్యం అమ్మకాలు పెంచడానికా? లేక అక్రమాలను అరికట్టడానికా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

## యువత భవిష్యత్తు అంధకారం..

ఈ బెల్ట్ షాపుల పుణ్యమా అంటూ 24 గంటలు మద్యం అందుబాటులో ఉండడంతో అని గ్రామాల మధ్య గొడవలు, ఆరోగ్య సమస్యలు పెరిగిపోతున్నాయి. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి, రాయపర్తి మండలంలోని ఈ సిండికేట్ కోరలను పీకేయకపోతే ప్రజలే తిరగబడే రోజులు దగ్గరలోనే ఉన్నాయి. ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ మేల్కొని తనిఖీలు చేపడుతుందో లేక "మామూళ్ల" మత్తులో అలాగే ఊగుతుందో వేచి చూడాలి.



# పద్మశాలి సంఘము ఆధ్వర్యంలో చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్లకు సన్మానము

**ఫోకస్ న్యూస్ : భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ మార్చ్ 2**

సదాశివపేట పట్టణంలోని స్థానిక చేనేత సహకార సంఘంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పట్టణ చైర్మన్, వైస్ చైర్మన్ పద్మశాలి కుల సభ్యులు నలుగురు కౌన్సిలర్ లకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సదాశివపేట పట్టణంలో పద్మశాలి కుల సంఘ భవన నిర్మాణం కోసం ల్యాండ్ అలాట్మెంట్ (భూమి కేటాయింపు) కల్పించేందుకు గౌరవ శ్రీ తూర్పు జగ్గారెడ్డి మరియు నిర్మల జగ్గారెడ్డి సహకారంతో కృషి చేస్తానని హామీ ఇస్తూ, పట్టణ వైస్ చైర్ పర్సన్ శ్రీమతి రేణుక చిరంజీవి రూ. 1,00,000 (ఒక లక్ష రూపాయలు) ఆర్థిక సహాయం అందజేశారు. అదే విధంగా, ఇండ్ల స్థలాలు లేని పద్మశాలి పేదలకు ప్రభుత్వ పరంగా ఇండ్ల స్థలాలు ఇప్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటానని ఆమె హామీ ఇచ్చారు. అర్హులైన ప్రతి కుటుంబానికి న్యాయం జరిగేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రీ అంజమ్మ సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అలాగే కౌన్సిలర్లు శ్రీమతి బిట్ల నికిత ప్రేమ్ , శ్రీమతి ప్రియాంక పవన్ , శ్రీ ఫణి క్రిష్ణ , శ్రీమతి నాగుల మణెమ్మ విజయ్ హాజరై తమ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిలుగా పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు గుండు సత్యనారాయణ గారు, రాష్ట్ర యువజన అధ్యక్షుడు గంధమల్లె రాజు గారు, ఈ కార్యక్రమ సభాధ్యక్షులు పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు శ్రీ మునిపల్లి విశ్వనాథం గారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శ్రీ నక్క ప్రభాకర్ గారు, మార్కండేయ మందిరం చైర్మన్ లడ్డు (వెంకన్న) గారు, కుల సంఘం పెద్దలు గున్నాల సత్యం, చిలువేరి వెంకన్న, సిద్దాపురం రాములు, యెన్నం మల్లేశం, నాగారం గోపాల్, పోల సిద్దిరాములు, మాణిక్యం, జి.క్రిష్ణ, కొంగరి ప్రభు, నాగారం పెంటన్న, మద్దెల రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పద్మశాలి సంఘ అభివృద్ధికి మరియు పేదల సంక్షేమానికి అందరూ కలిసి సహకరించాలని పిలుపునిచ్చారు. సంఘ ప్రతినిధులు విరాళం అందించినందుకు మరియు హామీలు ఇచ్చినందుకు వైస్ చైర్ పర్సన్ రేణుక చిరంజీవి గారికి కృతజ్ఞతలు తెలిపారు.







# కల్వకుర్తి పట్టణ అభివృద్ధికి సహకరించాలి

## మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్

**కల్వకుర్తి, నేటి ఫోకస్ న్యూస్ మార్చి 02:**

కల్వకుర్తి పట్టణ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాధవత్ సంతోష్ ను కల్వకుర్తి మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ కోరారు. సోమవారం కౌన్సిలర్ లతో కలిసి పూల బొకే ఇచ్చి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కల్వకుర్తిలో నెలకొన్న సమస్యలపై విన్నవించారు. అదే విధంగా రాజ షాపింగ్ కాంప్లెక్స్ దుకాణ సముదాయలను పెంచాలని కలెక్టర్ ను కోరారులి లిఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శానవాజ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, కౌన్సిలర్ లు మబ్బు రామరాజు,కుడుముల చంద్రకాంత్ రెడ్డి,గణేష్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి మాజీ కౌన్సిలర్ గోరటి శ్రీనివాసులు,చిన్న, నాయకులు మబ్బు సాయిలు,రావుల కేశవులు, పంబళ్ల కుమార్,బంగారి,పడకంటి వెంకటేష్,దున్న సురేష్, ఏనుగొండ నరేందర్, కృష్ణ, శ్రీను, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

# అనంతసాగర్ లో ఎంఐఎం జెండా ఆవిష్కరణ

**ఫోకస్ న్యూస్ : భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ మార్చి 2**

సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం ముస్లింల ప్రస్తావన వస్తే, బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు ఒకటేనని ఎంఐఎం పార్టీ ఏరియా కన్వీనర్ గౌస్ బాషా అన్నారు. సోమవారము కొండాపూర్ మండలం పరిధిలోని అనంతసాగర్ లో ముస్లిం మైనార్టీ యువకులను ఎంఐఎం కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించి అనంతరం పార్టీ జెండాను ఏరియా కన్వీనర్ గౌస్ పాషా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గౌస్ బాషా మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ముస్లింలకు చేసిందేమీ లేదన్నారు. ప్రజా సమస్యల పైన ఎంఐఎం పార్టీ ఉద్యమిస్తుందన్నారు. పేదల సంక్షేమ కోసం ప్రభుత్వాల మెడలు వంచేది ఎంఐఎం పార్టీ అనే పేర్కొన్నారు. ఇరాన్ పై దాడులను తీవ్రంగా ఎంఐఎం పార్టీ ఖండిస్తుందన్నారు. ఇరాన్ సుప్రీం లీడర్ అయేదుల్లా అలీ ఖమేనీ మృతి చెందడం బాధాకరమన్నారు. కొండాపూర్ మండలంలో ఎంఐఎం పార్టీని మరింత బలోపితం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మౌలానా తా బ్రెష్. ప్రధాన కార్యదర్శి హర్ష, అనంతసాగర్ గ్రామ అధ్యక్షుడు అజీముద్దీన్ , వైస్ ప్రెసిడెంట్ మహమూద్, గ్రామ నాయకులు అప్రోచ్, సిరాజ్, షోయబ్ అత్తర్, మహబూబ్ అలీ, సమీరుద్దీన్, ఆమీర్, ముజీబ్, మహమ్మద్ , అజ్మతులు పాల్గొన్నారు.






# కల్వకుర్తిలో ఘోర రోడ్డు ప్రమాదం..

## ఒకరు మృతి.. ఒకరికి తీవ్ర గాయాలు..

**కల్వకుర్తి, నేటి ఫోకస్ న్యూస్ మార్చి 02 :**



కల్వకుర్తి మండలంలో సోమవారం మధ్యాహ్నం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలు.. మండలంలోని మార్చాలకు చెందిన ఎండి. చాంద్ పాషా (70) గ్రామానికి వెళ్లేందుకు కాటన్ మిల్లు మైసమ్మ దేవాలయం ఎదురుగా ఉన్న జాతీయ రహదారి వద్ద నిలిచి ఉన్నాడు. ఊరుకొండ మండలం గుండ్లగుంటపల్లి గ్రామానికి చెందిన చారకొండ రాములు టీవీఎస్ మోటార్ సైకిల్ పై కల్వకుర్తి నుండి గుండ్ల గుంట పల్లికి వెళ్తున్నాడు. మార్గమధ్యలో చాంద్ పాషా రాములును లిఫ్ట్ అడిగి టీవీఎస్ మోటార్ సైకిల్ పై మార్చాలకు బయలుదేరారు. గ్రామంలోకి వెళ్లేందుకు జాతీయ రహదారి దాటుతుండగా జడ్చర్ల వైపు నుండి కల్వకుర్తికి వస్తున్న డీసీఎం వాహనం టీవీఎస్ ను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో చాంద్ పాషా, చారకొండ రాములుకు తీవ్ర గాయాలు అయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే వారిని కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ చాంద్ పాషా మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. మృతుడి భార్య గతంలోనే మరణించగా ముగ్గురు కుమారులు ఉన్నట్లు చెప్పారు. తీవ్ర గాయాలైన చారకొండ రాములును మెరుగైన వైద్యం కోసం కుటుంబ సభ్యులు మహబూబ్ నగర్ కు తరలించినట్లు తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



# 12 వ వార్డు కౌన్సిలర్ పులి మామిడి మమత రాజు దంపతులను ఘనంగా సన్మానించిన ఉషాకిరణ్ యూత్ సభ్యులు

ఫోకస్ న్యూస్ : బామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ మార్చ్ 2

సదాశివపేట పట్టణంలోని పి.ఎం. ఆర్ క్యాంపు కార్యాలయంలో సాధారణ మున్సిపల్ ఎన్నికలలో 12 వ వార్డునుండి గెలిచినటు వంటి పులిమామిడి మమత రాజు దంపతులను ఉషాకిరణ్ యూత్ సభ్యులు శాలువాలతో మరియు పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఇట్టి సందర్భంగా బామిని రవి కుమార్ మాట్లాడుతూ మా చిన్నానాటి మిత్రుడు పులిమామిడి రాజు రానున్న రోజుల్లో రాజకీయంగా మరింత ఎత్తుకు యెదగాలని వారు ఇట్టి సందర్భంగా గుర్తు జేశారు. ఇలాంటి మంచి మిత్రుడు మాకందరికి దొరకడం మా పూర్వజన్మ సుకృతమని బామిని రవి మరియు బుసరెడ్డి పల్లి వెంకటేశం అన్నారు. అదేవిధంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ ఇంత చక్కటి మిత్రులు నా వెన్నంటు ఉండి ముందుకు నడిపిస్తున్నందుకు ఉషాకిరణ్ యూత్ సభ్యులందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా సంగారెడ్డి నియోజక వర్గ ప్రజలందరికి మరియు మిత్రులందరికి మరియు శ్రేయోభిలాషులకు ముందుగా హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు, సభ్యులు, మరియు పి. ఎం. ఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

# సదాశివపేటలో శాస్త్రిరోడ్డుకు రూ.73 లక్షలు

## 18వ వార్డులో అభివృద్ధి పనులకు నిధుల మంజూరు

ఫోకస్ న్యూస్ : బామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ మార్చ్ 2



పట్టణంలోని శాస్త్రిరోడ్డుకు రూ.73 లక్షలు మంజూరు చేయించామని జగ్గారెడ్డి తెలిపారు. అదేవిధంగా 18వ వార్డులో రెండు బోర్లు త్రవ్వించడంతో పాటు రూ.24 లక్షల వ్యయంతో అంతర్గత అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణ పనులను ఆమోదింపజేశామని చెప్పారు. వార్డులో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని, ప్రభుత్వం తరపున అందే సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి సకాలంలో అందేలా కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా 18వ వార్డు కౌన్సిలర్ బిట్ల నికిత ప్రేమ్ మాట్లాడుతూ, వార్డు అభివృద్ధికి కృషి చేసిన జగ్గారెడ్డి, నిర్మల జగ్గారెడ్డికి ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# బుకబ్జాలకు పాల్పడుతు తప్పుడు పిర్యాదులు చేస్తున్న వారిపై కఠినపరమైన చర్యలు తీసుకోండి

ఫోకస్ న్యూస్ : భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ మార్చ్ 2



బీరంగూడ గ్రామస్తులు అనేక రకాలుగా బుకబ్జాలు చేస్తూ మళ్ళీ తప్పుడు పిర్యాదులు చేస్తూ అధికారులను ప్రజలను ఇబ్బంది పెడుతున్న వారిని కఠినంగా శిక్షించాలని బీరంగూడ గ్రామ ప్రజలు అమీన్ పూర్ తహసీల్దార్ గారికి వినతి పత్రం సమర్పించారు. శంబులింగేశ్వరా దేవస్థానం సర్వే నెంబర్ 783 20 గుంటలు పాత దేవాలయం పక్కన ఖాళీ స్థలంలో నూతన దేవాలయం నిర్మించి గత 8 సంవత్సరాలనుండి అనేక రకాలుగా మహాశివరాత్రి కార్తీక మాసం వినాయక చవితి ఉత్సవాలు నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారని 10 సంవత్సరాల క్రితం భూమి సర్వే నిర్వహించి దేవాలయం చుట్టూ చుట్టూ ప్రహరీ నిర్మంచడం జరిగిందని 10 సంవత్సరాల తర్వాత తప్పుడు పిర్యాదు చేస్తున్నారని అలాగే కీర్తి శేషులు నారాయణ పూర్వికుల ఆస్తి 767 లో 3 గుంటలు గత 50 సంవత్సరాలనుండి అనుభవిస్తున్నారని ప్రస్తుతం బఫర్ జోన్ రోడ్ వెడల్పులో 5 గుంటలు కోల్పోయారు. ఈ విషయం పై తప్పుడు పిర్యాదులు చేస్తూ అధికారులను ప్రజలను ఆలయ ధర్మకర్థలను భక్తులను ఇబ్బందికి గురిచేస్తు కొకలా శ్రీనివాస్ లింగంగౌడ్ భాస్కర్ రెడ్డి తప్పుడు పిర్యాదులు చేస్తు బుకబ్జాలు చేస్తున్నరని వాటిని వెంటనే తొలగించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. 1.కొకలా శ్రీనివాస్ శంబుణికుంట లో నిర్మించిన కమర్షియల్ భవనాన్ని వెంటనే కూల్చివేయాలని 2.శంబుని కుంట లో కబ్జాచేసి ఇళ్ళు నిర్మంచిన భాస్కర్ రెడ్డి ఇంటిని వెంటనే కూల్చివేయాలని 3.జయలక్ష్మి నగర్ బాలాజీ నగర్ లో నిబంధనలు పాటించకుండా హైటెన్షన్ బఫర్ జోన్ వదలకుండా యెలాంటి పర్మిషన్ లేకుండా నిర్మించిన 3 అంతస్తుల భవనాన్ని తక్షణమే కూల్చివేయాలని బీరంగూడ గ్రామస్తులు అమీనపూర్ తహసీల్దార్ కు ఈరోజు విన్నవించారు. ఈకార్యక్రమంలో బీరంగూడ గ్రామ నాయకులు ఆదెల్లి రవీందర్,మాజీ వార్డ్ సభ్యులు సత్యనారాయణ, చిన్న వీరేష్, నక్కల కిష్టయ్య, ఎడ్ల రాజ మల్లేష్, బంటు శివ, బంటు రమేష్, ఎడ్ల అశోక్, శంకరయ్య, సార నరేష్, పెద్ద వీరేష్, బంటు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# మాదిగలకు రాజ్యసభ స్థానాన్ని కేటాయించాలి



ఫోకస్ న్యూస్ : బామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ మార్చ్ 2

సంగారెడ్డి కాంగ్రెస్ మాదిగలకు రాజ్యసభ స్థానాన్ని కేటాయించాలి. లోక్ సభ స్థానాల్లో కాంగ్రెస్ మాదిగలకు ఒక టికెట్ కూడా ఇవ్వకుండా అన్యాయం చేసింది. అధిష్టానాన్ని ఒప్పించి మాదిగలకు రాజ్యసభ వచ్చేలా చూడాల్సిన బాధ్యత రేవంత్ రెడ్డిదే. మైసగళ్ళ బుచ్చేంద్ర మాదిగ వీ౹రా సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ

తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగ సామాజిక వర్గానికి ప్రస్తుతం భర్తీ కాబోతున్న రాజ్యసభ స్థానాలలో కాంగ్రెస్ మాదిగలకు ఒక స్థానం ఇవ్వాలని , గత లోక్ సభ ఎన్నికల్లో ఒక్క టికెట్ కూడా ఇవ్వకుండా మాదిగలకు మొసం చేయడం జరిగింది

అన్యాయాన్ని ఇప్పటికైనా సరిదిద్దుకోవాలని కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రం నుండి మాదిగలకు పార్లమెంట్ లో రాజకీయ ప్రాతినిధ్య లేకుండా కుట్రలు చేస్తుందని అన్నారు. ప్రస్తుతం తెలంగాణ నుండి పార్లమెంట్ లో ఒసిలకు, బీసీలకు, ఎస్టీలకు అలాగే ఎస్సీలలో మాలలకు ప్రాతినిధ్యం ఉందని అన్నారు.

కానీ ప్రాతినిధ్యం లేని కులం మాదిగలు మాత్రమే అని అన్నారు. ఇప్పటికే రాజ్యసభలో ప్రాతినిధ్యం కలిగి ఉన్న రెడ్డి,బీసీ సామాజిక వర్గానికి ఇచ్చే బదులు అసలే రాజకీయ ప్రాతినిధ్యం లేని మాదిగలకు ఇవ్వడం ద్వారా కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం పాటించాలని డిమాండ్ చేశారు. అలాగే చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలో ఏకకాలంలో టీడీపీలో తెలంగాణ నుండి ఇద్దరు మాదిగలు లోక్ సభ లో ఉన్నారు.

అందులో ఒకరు మంద జగన్నాథం మరొకరు సుగుణ కుమారి. అదే సమయంలో టీడీపీ నుండి మరొకరు రాజ్యసభలో మాదిగ సామాజిక వర్గం నుండి ఆకారపు సుదర్శన్ ఉన్నారు. కానీ రేవంత్ రెడ్డి కాలంలో మాదిగలు లోక్ సభలో, రాజ్యసభలోను ఒక్కరు కూడా లేకుండా పోయారని అన్నారు.

మాదిగ బిడ్డే ముఖ్యమంత్రిగా ఉన్నాడని అనుకోవాలని మాదిగలకు గొప్పలు చెప్పుకున్న రేవంత్ రెడ్డి ఆచరణలో మాత్రం మాదిగ జాతిపై సవతి ప్రేమను చూపుతున్నాడని అన్నారు. మొన్న 5 శాసనమండలి స్థానాలు భర్తీ అయితే అందులో ఒకటి కూడా మాదిగలకు ఇవ్వలేదు అని అన్నారు.

కనుక ఇప్పుడు చిత్తశుద్ధిని నిరూపించుకోవాల్సిన సమయం వచ్చిందని అన్నారు. ప్రస్తుతం భర్తీ అవుతున్న రెండు రాజ్యసభ స్థానాల్లో ఒకటి మాదిగలకు కేటాయించే విధంగా అధిష్టానాన్ని ఒప్పించి న్యాయం చేయాల్సిన బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీదనే ఉందని అన్నారు. రాజ్యసభలో రెడ్డిలకు ప్రాతినిధ్యం ఉన్న తర్వాత కూడా మళ్లీ రెడ్డి సామాజిక వర్గానికి ఇవ్వాలని చూడడం రెడ్ల పాలన నియంతృత్వనికి పరాకాష్టగా మారుతుందని అన్నారు. రాజ్యసభ స్థానాల్లో మాదిగలకు న్యాయం జరిగే వరకు మంద కృష్ణ మాదిగ గారి పిలుపుమేరకు అవసరమనుకుంటే వీ౹రా ఆద్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నిరసన ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.